



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 21 మే 2025 - పేజీలు 8

తండ్రి ఒక విజయం సాధిస్తే.. తనయుడు మరో విజయం సాధిస్తారు.. ఇది నేటి రాజకీయ రంగంలో రసవత్తరమైన విషయంగా మారింది.. తండ్రి ఆలోచనలు భావాలు ఒకరకంగా ఉంటే.. తనయుడి ఆలోచన విధానం భావాలు మరోలా ఉంటాయి.. ఇది తెలుగుదేశం పార్టీ రాజకీయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.. ఆయన తనయుడు నా ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మధ్య ఉన్న సారూప్యత. రాష్ట్ర రాజకీయాల్లో నారా లోకేష్ ఒకప్పటి నేత కాదు.. ఇప్పుడు అన్ని విషయాల్లో రాటు దేలిన రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఏం కావాలి? పార్టీని ఎలా పటిష్టంతం చేయాలి? నేడున్న రాజకీయాలను అవ పోసన పట్టడంలో లోకేష్ సఫలీకృతులయ్యారనటంలో ఇలాంటి అతిశయోక్తి లేదు. వారసత్వంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర రాజకీయాల్లో బలపడుతున్నాడు. ఒకప్పుడు గేలి చేసిన ప్రతిపక్ష నేతలు, తెదేపా వ్యతిరేకులు ఇప్పుడు అదే నోటితో లోకేష్ నిప్పు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పుడు తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ని ఏర్పాటు చేసుకున్నారు. త్వరలో జరగబోయే మహానాడు లో లోకేష్ కి ప్రాధాన్యత ఉన్న పదవిలో పట్టాభిషేకం చేయడానికి చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. లోకేష్ కు ప్రాధాన్యత ఇవ్వటం పట్ల తెదేపాశ్రేణుల నుండి ఎలాంటి వ్యతిరేకత రాదు.. రాబోదు.. దీన్నిబట్టి భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం.. చంద్రబాబు చాణక్య నీతి .. లోకేష్ టెక్నాలజీ ప్రతిభ రాష్ట్రాన్ని ఎలా ప్రగతి దారిలో నడుపుతుందో చూడాలి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# యువ దళపతి..!



- తెదేపా నేతల భావన
- కాల గమనంలో రాటు దేలుతున్న లోకేష్
- పార్టీలో, ప్రభుత్వంలో పట్టు సాధిస్తున్న లోకేష్
- బాబు మైనస్‌లు.. లోకేష్‌కు అవే ప్లస్‌లు
- ఐటీ టెక్నాలజీతో కొత్త విధానాలు తెస్తున్న లోకేష్



ఎంత తండ్రీ కొడుకులు అయినా ఒకరి ఆలోచనలు భావాలు నూరు శాతమూ మరొకరికి రావాల్సిన అవసరం అయితే లేదు. అలా చూస్తే తండ్రులు ఒక విధంగా విజయం సాధిస్తే తనయులు మరో విధంగా సక్సెస్ అయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. వారసత్వంగా వచ్చి బలంగా తమ ముద్ర వేసుకుని సూపర్ సక్సెస్ అయిన వారూ అనేకమంది ఉన్నారు. ఇపుడు ఆ జాబితాలో బాబు వారసుడు నారా లోకేష్ చేరబోతున్నారా అన్నదే ప్రధాన చర్చగా ఉంది. ఒకనాడు పలు రకాలుగా విపక్షాలు గేలి చేసిన లోకేష్ ఈ రోజున నిప్పు కణికగా మారారు. ఆయన చంద్రబాబు కుమారుడు కాబట్టే అలా మారలేదు. తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ని సొంతం చేసుకోవాలని పట్టుదలతో శ్రమించడం వల్లనే లోకేష్ ఈ రోజున ఈ స్థాయిలో ఉన్నారు. నిజానికి బాబుకు వారసులుగా నిలవడం ఎవరికీ సాధ్యం కాదు ఎందుకంటే బాబు అన్నింటికీ ఒక బెంచ్ మార్క్ ని చాలా ఎత్తులో పెట్టేశారు. కానీ లోకేష్ మాత్రం తండ్రి మాదిరిగా అగ్ర శ్రేణి నాయకుడుగా నిలవాలని కలకాలం జనంలో ఉండాలని భావిస్తూ తాను ఎన్నుకున్న రూట్లో వెళ్తున్నారు. అందువల్లనే ఆయన విజయాలు సాధిస్తున్నారు బాబుతో లోకేష్ కి పోలిక పెట్టకపోవడమే ఆయనకు చాలా అనుకూలిస్తోంది. అయితే ఏంత కాదనుకున్నా బాబుతో పోల్చతగిన విషయాలు తేడాలు అన్న చర్చ మరో వైపు జరుగుతూనే ఉంది. అలా చూసుకుంటే కనుక బాబు మిగతా 3వ పేజీలో

## బ్యాంకర్లు లబ్ధిదారులకు
# రుణాలు ఇవ్వాలి

**బ్యాంకర్లను కోరిన నరసరావుపేట ఎంపీ, జిల్లా కలెక్టర్**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** బ్యాంకర్లు ఉదారంగా లబ్దిదారులకు రుణాలు మంజూరుచేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు. లావు శ్రీకృష్ణ దేవరాయులు సంబంధిత బ్యాంక్ అధికారులను కోరారు. మంగళవారం మిగతా 3వ పేజీలో






# యోగాంధ్రను విజయవంతం చేయాలి

- ప్రజలంతా పాల్గొనేలా చూడాలి
- కలెక్టర్ అరుణ్ బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుండే యోగా పై పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. జూన్ 21 న ప్రధాని మోడీ విశాఖపట్నం లో పాల్గొంటారని, ఈ కార్యక్రమం లైవ్ ద్వారా ప్రసారం జరుగుతుందని, ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తూ యోగా చేసేలా ఏర్పాట్లను గావించాలని అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా మిగతా 3వ పేజీలో

## మాతృ మరణాలు సంభవించకుండా
# చర్యలు తీసుకోండి


**ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ తేజ ఆదేశం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో మాతృమరణాలు సంభవించకుంఆడా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళిక ప్రకారం పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ వైద్యశాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం మిగతా 3వ పేజీలో



## సాయుధ దళాల నిధికి రూ. లక్ష చెక్కు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్, గుంటూరు వారు లక్ష రూపాయల చెక్కును జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్.గుణ షీలాకు అందజేశారు. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు నుండి గత ఎనిమిది సంవత్సరాలుగా సాయుధ పతాక దినోత్సవ నిధికి జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో విరాళాలను అందజేసియున్నారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ తరుపున క్లస్టర్ హెడ్ జె.హరిప్రసాద్, బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ మేనేజర్ ఎస్కే.గౌస్ భాష, కొత్తపేట బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.వాణి, గోరంట్ల బ్రాంచ్ మేనేజర్ పిఎల్.ప్రశాంతి మరియు జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్.గుణ షీలా, సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి బ్రహ్మందరెడ్డి వర్ధంతి



**మాచవరం , మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , మహారాష్ట్ర గవర్నర్ కేంద్ర హెూం శాఖ మంత్రి ఏఐసిసి అధ్యక్షులు కాసు బ్రహ్మనంద రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో వంకాయల రమేష్ మాజీ వైస్ చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పిడుగురాళ్ల, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కాసు బ్రహ్మంద రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉప సర్పంచ్‌ల ఎన్నిక...



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త జడ్డా వారి పాలెం,పాత జడ్డా వారి పాలెం గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. కొత్త జడ్డావారిపాలెం పంచాయితీకి పంచాయతీ రాజ్ ఏఈ అల్లాబక్షు ,పాత జడ్డా వారిపాలెం గ్రామపంచాయతీకి హౌసింగ్ ఏఈ ఎలమంద రిటరింగ్ అధికారులుగా వ్యవహరించారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో కొత్త జడ్డా వారి పాలెం కు పులిగుజ్జు ప్రసాద్, పాతజడ్డా వారిపాలెం ఉప సర్పంచ్ గా బోరి గళ్ళ నాగేశ్వరరావును వార్డ్ నెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## అరండల్ పేటలో కత్తిపోట్ల కలకలం



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్ :** అరండల్ పేట 8వ లైన్ మయూరి బారు వద్ద మిత్రుల మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి వాగ్వాదం క్షణాల్లోనే తీవ్ర హింసాత్మక దాడిగా మారింది. అనూహ్యంగా మాలిక్ అనే యువకుడు తన మిత్రుడైన షేక్ అబ్దుల్ పై కత్తితో దాడికి దిగడంతో, స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సాక్షుల ప్రకారం, మద్యం మత్తులో జరిగిన మాటల యుద్ధం క్షణాల్లో రక్తపాతం దాకా వెళ్లింది. మాలిక్ తన కత్తితో అబ్దుల్‌పై ఏకంగా ఎనిమిది సార్లు దాడి చేశాడని చెబుతున్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అబ్దుల్‌ను స్థానికులు హుటాహుటిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతడి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్టు సమాచారం. అరండల్ పేట సీఐ ఆరోగ్య రాజు తెలిపిన వివరాల మేరకు, ఈ స్నేహితుల మధ్య జరిగిన చిన్నపాటి ఘర్షనే కత్తులతో దాడి చేసుకునే వరకు వెళ్లిందనీ మాలిక్‌తో పాటు ఘటనకు సంబంధించి మరో ఇద్దరు వ్యక్తులను అరండల్ పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక విచారణ అనంతరం వీరిపై కేసు నమోదు చేసి, ముద్దాయి మాలిక్‌ను రిమాండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

# గర్భస్థ లింగ నిర్ధారణను కట్టడి చేయండి

### వైద్యాధికారులను ఆదేశించిన ఇన్‌చార్జి కలెక్టర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

కలెక్టరేట్ లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ అధ్యక్షతన గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ ఆన్లైన్ లో రిజిస్టర్ అయ్యే క్రొత్త స్కానింగ్ సెంటర్స్ మరియు రెన్యువల్ స్కానింగ్ సెంటర్లను తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు సందర్శించి తనిఖీ చేయాలని, చట్టాన్ని ఉల్ల%శీ%ఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. స్కానింగ్ కొరకు వచ్చే స్కానింగ్ కేంద్రాలకు వచ్చే గర్భిణీ స్త్రీల నుండి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ, ప్రోగ్రామ్ నోడల్ అధికారి డా. శ్రావణ్ బాబు మాట్లాడుతూ తెనాలిలో డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ, మిగిలిన చోట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు స్కానింగ్ ఆఫీసర్లు తనిఖీ చేస్తారని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ కు తెలిపారు. జిల్లాలో మొత్తం 298 గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలు వున్నాయని , వాటిలో రెన్యువల్ రిజిస్ట్రేషన్ కొరకు ఐదు , మాడిఫికేషన్ కొరకు 25 , క్యాన్సిలేషన్ కొరకు ఆరు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే క్రొత్తగా 11 స్కానింగ్ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని వాటిని కమిటీ సభ్యులు , ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ క్రొత్త స్కానింగ్ సెంటర్లు , రెన్యువల్ , మాడిఫికేషన్ , క్యాన్సిలేషన్ ను ఆమోదం తెలపడం జరిగింది. క్రొత్తగా ఆర్ అండ్ సరోగసి యాక్ట్ క్రింద నాలుగు ( ఎల్ 1 -2, ఎల్ 2 -1, సరోగసి -1 ) స్కానింగ్ సెంటర్లు దరఖాస్తు చేసుకొనగా వీటిని వచ్చే సమావేశంలో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్ చార్జ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డా.కె.విజయలక్ష్మి, డిఐఓ డాక్టర్ శ్రావణ్ బాబు, కమిటీ సభ్యులు డాక్టర్ రాజ్యలక్ష్మీ, డాక్టర్ అనిత, డీఎస్పీ శ్రీనివాసులు, ఎన్జిఓ సీడ్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డి. రోషన్ కుమార్ డాక్టర్ రవీంధ్ర నాయక్, డి ఏ డబ్ల్యూ ఎన్ నిర్మల మేరీ, డెమో జయప్రసాద్, లీగల్ కన్సల్టెంట్ బి. వాణి, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్ తదితరులు ల్గొన్నారు.

# రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా చంద్రబాబు నిరంతరం కృషి





### జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ సూచనల మేరకు జరిగిన సత్తెనపల్లి నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమానికి కొమ్మలపాటి శ్రీధర్, నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్ నారాయణలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా తీవ్రవాదుల దాడిలో మరణించిన వీర సైనికులకు, ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకుల ఆకస్మిక మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నంద మూరి తారకరామారావుకి, మాజీ శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో సత్తెనపల్లి నియోజవర్గానికి చెందిన 12 తీర్మానాలను నాయకులు, పార్టీ శ్రేణులు ఆమోదించారు. సత్తెనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేలా శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ కృషి చేస్తున్నారని నాయకులు ప్రశంసించారు. ఎంతో మంది బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ రాజకీయ వృద్ధిని అందించిందని కొమ్మాలపాటి చెప్పారు. ఎన్టీ రామారావు సంక్షేమాన్ని అందిస్తే... చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్ తండాలో కిశోర వికాసం : సూపర్‌వైజర్ పద్మజారాణి






**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** కిశోర్ బాలికలు ప్రతి ఒక్క విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఐసిడిసిఎస్ వెల్లటూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మాజారాణి అన్నారు మండలంలో నెహ్రూ నగర్ తండా గ్రామంలో కిషోర్ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించి సూపర్వైజర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కిషోర్ బాలికల గురించి మాట్లాడారు చిన్న వయసులలో బాల్య వివాహాలు చేసుకోకుండా చక్కగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కలిగి ఉండాలని పరిశుభ్రత పాటించడంతోపాటు ప్రతి ఒక్క విషయాలలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు సూపర్వైజర్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు లలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆమె మాట్లాడారు కార్యక్రమంలో కిషోర్ బాలికలు అనేకులు పాల్గొని ర్యాలీగా నిర్వహించి గ్రామంలో గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా నిర్వహించారు కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త సాలిబాయి ఆశ వర్కర్లు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు 50 శాతం తగ్గాలి

- రహదారి భద్రతా నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు




**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో సగటున నెలకు 50 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. అత్యవసరంగా ప్రమాదాల సంఖ్య 25s తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. 2023, 2024 సంవత్సరాలలో జిల్లాలో వరసగా 576, 612 రోడ్డు ప్రమాదాలు జరుగగా.. 2025 లో ఏప్రిల్ నాటికి 263 ప్రమాదాలు జరిగాయన్నారు. 2024 లో రోడ్డు ప్రమాదాలలో 380 మంది మరణించగా.. 2025లో నాలుగు నెలల కాలంలో 152 మరణాలు సంభవించాయన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం, మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ సమావేశం నిర్వహించారు. టూ వీలర్లు, భారీ వాహనాలు అత్యధిక ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్లపై నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులతో నడిచే వాహనాలు, మైనర్ డ్రైవింగ్, అతివేగం, మద్యం ప్రభావంలో వాహనాలు నడపడంపై ఉక్కుపాదం మోపాలన్నారు. టూ వీలర్ వాహనదారులకు హెల్మెట్ వాడకం తప్పనిసరి చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలోని అన్ని రోడ్లపై తనిఖీలు నిర్వహించాలన్నారు. కాలేజీ విద్యార్థులు, రైతు కూలీలు పరిమితికి మించి ఆటోలు, ట్రాక్టర్లలో ప్రయాణించడం ప్రాణాలకు ఎంత ప్రమాదమో వివరించాలన్నారు. రాత్రి వేళల్లో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై వాహనాలు నిలిపి, డ్రైవర్లను నిద్రలోకి జారుకోకుండా జాగ్రత్తలు చెబుతూ నిర్వహిస్తున్న స్టాప్ అండ్ వాష్ కార్యక్రమం ప్రభావం చూపుతోందన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అయితే జిల్లా రోడ్లు, గ్రామీణ రోడ్లు వంటి ఇతర రహదారుల్లో ప్రమాదాలు పెరిగాయన్నారు. జిల్లాలోని 34 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు రోడ్డు ప్రమాదాల సరళిని మెరుగ్గా అంచనా వేయడంలో తోడ్పడుతున్నాయన్నారు.

**మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ అమ్మకాలు నిరోధించండి**

ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల్లో డ్రగ్స్ అమ్మకాలను నిరోధించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన హాట్ స్పాట్ లలో సీసీ కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరసిస్తూ జూనియర్ కళాశాలలు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, రోడ్లు మరియు భవనాల శాఖ ఎస్.ఈ రాజా నాయక్, జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్, డిఎంహెచ్వో రవి, డీఈవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కలక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలో గత సంవత్సరం చివరి త్రైమాసికం, ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసికంలో జరిగిన ఐదు మాతృ మరణాలపై సంబంధిత వైద్య అధికారులు, వైద్యనిపుణులు, బాధితుల బంధువులతో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ మాట్లాడుతూ మాతృ మరణాలపై కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో ఇదే తరహాలో మరణాలు జరుగకుండా మెరుగు పరచుకోవలసిన వైద్య సేవలపై నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పరిరక్షించేందుకు, వారు సుఖంగా ప్రసవించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, వాటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి సమీపంలో వున్న జిల్లా ఆసుపత్రికి ట్యాగ్ చేయడంతో పాటు, ప్రసవానికి ముందుగానే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రభుత్వం కల్పించిన ఉచిత రవాణా సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గర్భిణీలకు మొదటి 12 వారాలు చాలా కీలకం కావటంతో ఆ సమయంలో వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, వైద్యులు పర్యవేక్షిస్తూ అవసరమైన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు రిఫర్ చేసి వైద్యసేవలు అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత కారణంగానే ఎక్కువగా ప్రసవాలు ప్రాణంతకంగా మారుతున్నందున గర్భం దాల్చిన మూడవ నెల నుండే వైద్యులు పర్యవేక్షణలో చికిత్స పొందాలని, వారిలో హిమోగ్లోబిన్, ప్లేట్ లెట్స్ పెరిగేలా మందులు ఇవ్వడంతో పాటు తీసుకోవలసిన పౌష్టికాహారంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. గర్భం దాల్చిన మహిళలకు ప్రతి నెల 9, 10 తేదీలలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా నిర్దేశిత పరీక్షలు, మందులు అందించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ప్రసవాలకు వచ్చే గర్భిణీల హెల్త్ నిరంతరం పర్యవేక్షించటంతో పాటు గర్భిణీల బంధువులకు ప్రసవాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. విజయలక్ష్మీ , ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మి, డీఐఓ శ్రావణ బాబు, డిసిహెచ్ఎస్ రంగారావు, జీజీహెచ్ గైనకాలజీ హెచ్ఓడీ వి అరుణ, జనరల్ ఫిజిషియన్ సుధీర్, మత్తు వైద్యులు హనుమంతరావు, ప్రైవేటు ఆసుపత్రుల ప్రతినిధి డాక్టర్ రాధికా రాయుడు, పీహెచ్‌సి డాక్టర్లు, జీజీహెచ్ డాక్టర్లు, వైద్యాధికారులు , ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# యోగాంధ్రను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, మండల అధికారులు , గ్రామ స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. ఈ నెల 21 నుండి కాంపెయిన్ ప్రారంభం అవుతుందని, యోగా చేయడం పై ప్రజలలో చైతన్యం కలిగించి, ప్రతి ఒక్కరూ యోగాభ్యసనంలో పాల్గొనేలా చేయాలనీ తెలిపారు. ముందుగా మండలానికి ఇద్దరేసి యోగా శిక్షకులను గుర్తించి వారి ద్వారా టి ఓ టి లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, టి.ఓ.టి.ల ద్వారా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. టి ఓ టి కోసం ప్రతి గ్రామం, వార్డ్ నుండి ఒకరు చొప్పున ఎంపిక చేసి ఎం.పి.డి.ఓ , మున్సిపల్ కమీషనర్లు వారి వివరాలను పంపాలని తెలిపారు. ఈ నెల 22 నుండి 27 వరకు వరకు టి ఓ టి శిక్షణ ఉంటుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లకు 5రోజులు చొప్పున, యోగా నేర్చుకునే వారికీ 3 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, వీరందరికీ యోగా పూర్తి చేసినట్లు సర్టిఫికేట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జూన్ 16 నుండి 19 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరూ తప్పక యోగాభ్యాసన చేయాలనీ తెలిపారు. జూన్ 16 న ఫ్యామిలీ యోగా పేరుతో 4 తరాల కుటుంబ సభ్యులంతా పాల్గొనేల చూడాలని, 17 న సీనియర్ సిటిజన్స్ కోసం స్పెషల్ యోగా కార్యక్రమాలు ఉంటాయని, 18, 19 తేదీలలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీ లు ఈ కార్యక్రమాలను ఆయా స్థాయిలలో నిర్వహిస్తారని తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు , నియోజక వర్గం ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 21 న 4 గంటలకు కోడెల శివ ప్రసాద్ క్రీడా ప్రాంగణం నందు కర్టెన్ రైజర్ కార్యక్రమం జరుగుతుందని, జిల్లా ప్రజలు, విద్యార్ధులు, యువత, మహిళలు , అధికారులంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

# యువ దళపతి..!

(మొదటి పేజీ తరువాయి)

లోకేష్‌ల మధ్య కొన్ని పోలికలు మరికొన్ని తేడాలు స్పష్టంగా ఉన్నాయి వాటి వల్ల వారికి కలిగిన ప్లస్ మైనస్ ఏమిటి అన్నదే ఒక చర్చ ముందుగా చూసుకుంటే టీడీపీలో బిగ్ ఫిగర్ ఎవరైనా ఉన్నారు అంటే అది చంద్రబాబే అని చెప్పకతప్పదు. దాదాపుగా మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని చంద్రబాబు తన భుజాల మీద మోస్తున్నారు. తనకు గ్లామర్ లేకున్నా గ్రామర్ తోనే పార్టీని ఇంతదూరం ఆయన తీసుకుని వచ్చారు. 1995లో ఎన్టీఆర్ నుంచి అధికారాన్ని లాక్కున్నరు అన్న అపప్రధ బాబుకు ఉన్నా 1999, 2014, 2024లలో మూడు సార్లు తానుగానే అధికారాన్ని జనం నుంచి తెచ్చుకుని సీఎం అయిన సంగతిని కూడా ఎవరూ మరచిపోరాదు. ఆ విధంగా చూసుకుంటే కనుక బాబు వ్యూహాలు ఆయన రాజకీయ చాణ్యం ఆయనకు రాజకీయాల మీద మమకారం ప్రజలకు ఏదో చేయాలని తాను చరిత్ర పుటలలో నిలవాలన్న ఆరాటం ఇవన్నీ కలిస్తే బాబుని మహా నాయకుడిగా చేశాయి.

ఇక లోకేష్ విషయానికి వస్తే తండ్రి చాటు బిడ్డగానే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అయితే లోకేష్ పార్టీలో తెర వెనక చాన్నాళ్ళు ఉండి అన్నీ గమనించారు. మెల్లగా అన్నీ చక్కదిద్దుతూ వచ్చారు. పార్టీకి టెక్నాలజీని అద్దిన ఘనత లోకేష్ ది అని చెప్పాలి అంతే కాదు టీడీపీకి కొత్త నీరు చేర్చినదీ ఆయనదే అని ఒప్పుకుని తీరాలి. క్యాడర్ తో డైరెక్ట్ కనెక్షన్ వారి కోసం పార్టీ ఉందని ఇచ్చిన భరోసా ఇవన్నీ లోకేష్ ఖాతాలోని సక్సెస్ గానే చూడాలి. అలా పార్టీలో తన పట్టుని పెంచుకున్న లోకేష్ ఇంట గెలిచినట్లే అని చెబుతున్నారు. తెలుగుదేశంలో సీనియర్ జూనియర్లు ఉన్నారు. జూనియర్లు యూత్ అంతా ఇపుడు లోకేష్ తోనే ఉంటున్నారు. సీనియర్లలో సైతం పార్టీ పది కాలాలు ఉండాలని భావించే వారు లోకేష్ వైఖరికి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటిస్తున్నారు.

ఇక లోకేష్ తీసుకునే కొన్ని కఠినమైన నిర్ణయాల్తో ఇబ్బంది పడుతున్న వారు ఎటూ అసంతృప్తి చెందుతారు అది వేరే విషయం. ఇక చంద్రబాబుకూ లోకేష్ కి పోలికలు ఏంటి అంటే ఇద్దరూ కొత్తగా ఆలోచనలు చేయడం, కష్టపడి పనిచేయడం, ప్రజలతో మమేకం కావాలని చూడడం, అందరితో కలివిడిగా ఉండడం, పార్టీకి నాయకులకు అత్యంత విలువ ఇవ్వడం అని చెప్పాలి. ఇక తేడాలు ఇద్దరిలో ఏమిటి అన్నది చూస్తే కనుక లోకేష్ లో నిర్మొహమాటం ఉంటుంది. అలాగే ముక్కుసూటి తీరు కనిపిస్తుంది. డెసిషన్స్ ఫాస్ట్‌గా తీసుకుంటారు. ఎక్కడా నాన్చే వైఖరి ఉండదు, దూకుడుగా రాజకీయాలు చేయడానికి రెడీ అంటారు. నమ్మకున్న వారికి ఎంతలా ఆదరిస్తారో వెన్నుపోటు పొడిచిన వారి విషయంలో కఠినంగా ఉంటారు. దీని వల్లనే లోకేష్ పార్టీలో యూత్ కి బాగా నచ్చుతున్నారు. ఈ రోజున పాలిటిక్స్ లో ఈ తరహా డైనమిక్ నేచర్ కావాలని అది లోకేష్ లో ఉందని యువతరం నమ్ముతోంది. ఆయనకు అందుకే పార్టీలో అత్యధికుల మద్దతు కూడా లభిస్తోంది. చంద్రబాబు విషయంలోకి వస్తే ఆయన మొహమాటం ఎక్కువగా ఉన్న వారు. తనను పార్టీని ఎన్నో మాటలు అని అధికారంలో పార్టీ లేనపుడు వేరుగా ఉన్న వారు తీరా పవర్ లోకి వచ్చాక మళ్ళీ చేరువ అయితే గతాని మరచిపోయి అక్కున చేర్చుకుంటారు. అలాగే సీనియర్ల పేరుతో పార్టీకి భారంగా ఉన్నా వారితో ఉన్న అనుబంధం దృష్ట్యా బాబు వారిని కొనసాగిస్తారు అని అంటారు. అదే లోకేష్ విషయంలో అయితే ఒకసారి వద్దు అనుకున్న వారిని అలాగే దూరం పెడతారు అని చెబుతారు. మొత్తానికి లోకేష్ రేపటి తరం నాయకుడు అన్నది టీడీపీలో వినిపిస్తున్న మాట. బాబు ఈ రోజుకి పార్టీకి సారధ్యం వహిస్తున్న రానున్న రాజకీయాలు మారుతున్న కాలం తీరుకు లోకేష్ నూరు శాతం సూటబుల్ లీడర్ అంటున్నారు.

# బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక కలెక్టర్ కర్యాలయంలో పి.జి.ఆర్.యస్ సమావేశం జనవరి-2025-మార్చి-2025 త్రైమాసికానికి సంబంధించి డి.సి.సి (డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటి) మరియు డి.యల్.ఆర్.సి (డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటి) పై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని లబ్ది దారులకు సులబంగా పథకాల పై అవగాహన కలిగించి లబ్ది చెకూర వచ్చని అబిప్రాయ పడ్డారు. పి.యం.జే.జే. వై, పి.యం.జన.ధన యోజన వంటి పదకాలలో ఎన్ని యాక్టివ్ గా ఉన్నాయి, ఎన్ని ఇన్ యాక్టివ్ గా ఉన్నాయి వివారాలు అడిగి తెలుసుకున్నారు. జనవరి- మార్చి త్రైమాసికానికి జిల్లాలోని 310 బ్యాంకులలో సుమారుగా 31.03.2025 నాటికి 41,995.38 కోట్లు రూపాయల వ్యపారం జరిగినదిని లీడ్ బ్యాంక్ మేనేజరు రాం ప్రసాద్ తెలిపారు. అదేవిధముగా ప్రధాన మంత్రి జన ధన యోజన కింద 531755 మనికి రూ పే కార్డులు మంజూరు చేశామన్నారు. వార్షిక క్రెడి ప్లాన్ క్రింద 22910.84 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. షార్ట్ టర్మ్ క క్రాప్ ప్రొడక్షన్ కింద 8306.87 మందికి 10683.56 కోట్ల రూపాయాలు ఇవ్వడం జరిగిందన్నారు. కౌలు రైతులు 3388 మందికి 23.89 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిఅపారు. ఉన్నత చదువులకై 2024- 25 వర్షికానికి 1478 అకౌంట్ దారులకు 71.49 కోట్లరూపాయలు లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ టి.మాధురి తొలుత సమావేశం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం లీడి డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీరాం ప్రసాద్ జనవరి-2025-మార్చి-2025 నాటి త్రైమాసిక నివేదికను పి.పి.టి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ అధికారి అబిషేక్ రాజ్, నాబార్డు డి.డి.యం సి.శరత్ బాబ, వివిధ బ్యాంకుల కో- ఆర్డ్ నేటర్లు, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం లో అవినీతి - పరిష్కారాలపై చర్చా గోష్టి

**గుంటూరు మేజర్ న్యూస్ :**



జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ శుక్ర వారం ఉదయం 10:30 గంటలకు గుంటూరులోని రామన్నపేట ఒకటవ లైన్‌లో గల జనచైతన్య వేదిక హాలులో రేషన్ బియ్యంలో అవినీతి – పరిష్కారాలపై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వక్తలుగా షేక్ మస్తాన్ వలి మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, జల్లి విల్సన్ మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఐ సీనియర్ నేత, కె.ఎస్. లక్ష్మణరావు మాజీ శాసనమండలి సభ్యులు, వై. నేతాజీ సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి, కాటా ఆంజనేయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తదితరులు ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో పేదలకు ఆహార భద్రతను కల్పించే రేషన్ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ అవినీతిమయంగా మారిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్క మండలానికి ఒక ఏజెంటును నియమించి వారి ద్వారా పేదల నుండి రేషన్ బియ్యాన్ని కిలో రూ.10 నుండి రూ.15 కొనిపిస్తుందన్నారు. మధ్య దళారీలు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ప్రతి నెలా మామూలు చెల్లిస్తూ రేషన్ బియ్యం సరఫరాను అవినీతిమయంగా మార్చినారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయని, 28936 రేషన్ డీలర్స్ పనిచేస్తున్నారని ,ఆచరణలో పేదలు అందుకుంటున్న రేషన్ బియ్యం లో 5 శాతం కూడా కుటుంబ అవసరాలకు వినియోగించుకోకుండా కిలో బియ్యం 10 రూపాయలు నుండి 15 రూపాయల మధ్య దళారీలకు అమ్ముతున్నారని ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలను, పరిష్కార మార్గాలను అన్వేషించడానికి రేషన్ బియ్యం లో అవినీతి – పరిష్కారాల పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఒక అంచనా ప్రకారం అధికార పార్టీ ఎమ్మెల్యే లలో అత్యధికులు ప్రతి నెలా 20 లక్షల రూపాయలకు పైగా రేషన్ బియ్యం అక్రమాల ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి అవినీతి నివారణకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రజాస్వామ్య వాదులకు, పౌర సమాజానికి జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

# ఎస్ఆర్ఎంకు ఎక్స్ లెంట్ ప్లేస్ మెంట్ అవార్డు

## - కేంద్ర జలశక్తి మంత్రి రాజభూషణ్ చౌదరి ప్రధానం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**




ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి మరో ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించింది. ఆసియా టుడే మీడియా సంస్థ తన 15వ అంతర్జాతీయ విద్యా సదస్సును ఆదివారం సాయంత్రం న్యూఢిల్లీలో నిర్వహించింది. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల ప్లేస్ మెంట్ గణాంకాలను పరిశీలించిన ఆసియా టుడే మీడియా సంస్థ బెస్ట్ ప్లేస్ మెంట్ టైటిల్ ను ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ప్రకటించింది. గరిష్టంగా రూ.50 లక్షల వార్షిక వేతనంతో కూడిన ప్లేస్ మెంట్ ప్యాకేజీని కైవసం చేసుకోవడమే కాకుండా 100 శాతం ప్లేస్మెంట్ రికార్డును ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ సొంతం చేసుకుంది. సగటున రూ.9.38 లక్షల వార్షిక వేతనాలు విద్యార్థులకు లభించేలా శిక్షణ అందించింది. కేవలం ఇంజనీరింగ్ విద్యార్థులకే కాకుండా బీకాం, బీబీఏ, ఎంబీఏ మరిఉ ఎంటెక్ విద్యార్థులు సైతం సగటున రూ.31 లక్షల వార్షిక వేతనం కింద ఉద్యోగాలు సాధించారు. యూనివర్సిటీ ప్లేస్మెంట్ రికార్డులను పరిశీలించిన ఆసియా ఉండే మీండియా సంస్థ ఎక్సెంట్ ప్లేస్మెంట్ అవార్డును ప్రకటించింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్సిటీ కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కెరీర్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ వివేకానందన్ కేంద్ర ఆలశక్తి మంత్రి రాజభూషణ్ చౌదరి. ఫిజి రిపబ్లిక్ హైకమిషన్ కౌన్సిలర్ నిలేష్ రోనిల్, ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సీఆర్ సీఎస్ డైరెక్టర్ వివేకానందను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా అభినందించారు.

# దుప్పిని చంపిన కుక్కలు

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్**



బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు గ్రామంలో అడివిలో ఉన్న దుప్పి పొలాల్లోకి రావడంతో కుక్కలు తరిమి చంపిన సంఘటన వెల్లటూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఉదయం వెంటపడి కుక్కలు దుప్పిపై దాడి చేస్తున్న సమయంలో గ్రామస్తులు చూసి కుక్కలని తరమగా కుక్కలు వెళ్లిపోవడంతో దుప్పటి పరిశీలించిన స్థానికులు అక్కడి కక్కడే చనిపోయిన దుప్పి చూసి ఇబ్బంది చెందారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఊర్లలో ఊరు చివర కాలువ దగ్గర తిరుగుతున్న కుక్కలను పట్టుకొని వాటిని దూర ప్రాంతాల్లో వదిలివేయాలని ప్రజల కోరుతున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దుగ్గిరాల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



దుగ్గిరాల ,మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మే నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా దుగ్గిరాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దుగ్గిరాల తాసిల్దార్ ఐ. సునీతకు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికరంలోకి వచ్చిన ఈ మూడు. సంవత్సరాల కాలంలో కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే విధంగా విధానాలను అమలు చేస్తుందని, రైతులు సంవత్సరం పాటు ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వేసవి కాలంలో ఇరిగేషన్ కు సంబంధించి పంట కాలవలు మరమ్మతులు సకాలంలో పూర్తిచేసి హైలైన్ ఛానల్ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్లో నీళ్లు వరి పంటకు అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి 600 రూపాయల వేతనం ఇవ్వాలని వారం వారం వేతనాలు చెల్లించాలని బాలరాజు కోరారు .కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కౌ లు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు అందజేసి బ్యాంకు, పంట రుణాలు అందజేయాలని కోరారు .అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపుచేయాలని కోరారు .రైతు సంఘం మండల కార్యదర్శి వై. బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు బి. అమ్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుకు నష్టపోయిన కుటుంబానికి ఆర్థిక ఆసరా

## - బాధిత కుటుంబానికి ప్రభుత్వం సాయం రూ.50వేలు అందజేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

మండలంలోని కారుచోల గ్రామానికి చెందిన షేక్ పర్వీన్(32) ఈ నెల 14వ తేదీన కూలిపనులకు వెళ్లిన సందర్భంలో ప్రకృతి కోపానికి బలై పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోయింది. పనిమీద వెళ్లిన పర్వీన్ తిరిగిరాకపోవడం ఆమె కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. ఈ నేపథ్యంలో స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు సదరు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ తక్షణ సాయం అందించారు. నరసరావుపేట ఆర్డీవో మధులత సమక్షంలో రూ.50వేల ఆర్థికసాయాన్ని పర్వీన్‌భర్త జాన్‌సైదాకు చెక్కు రూపంలో మంగళవారం అందజేశారు. మిగతా నష్టపరిహారాన్ని కూడా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పిల్లలకు బాగా చదివించాలని కుటుంబ సభ్యులకు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో యడ్లపాడు తహసీల్దార్ జెట్టి విజయశ్రీ, టిడిపి నాయకులు కామినేని సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలు ధ్వంసం చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లాలో ఏడు దేవుళ్ళ విగ్రహాలు ధ్వంసం చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఖండ సంఘ చాలాక్, ప్రముఖ న్యాయవాది చలువాది చిన సత్య నారాయణ పేర్కొన్నారు. మంగళవారం సత్తెనపల్లి పట్టణంలోని కోటమ్మ సత్రం నందు సత్తెనపల్లి, పెదకూరపాడు ఆర్.ఎస్.ఎస్ ఖండ సంఘ చాలాక్‌ల సమావేశం జరిగింది. చలువాది చిన సత్యనారా యణ ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా, గార మండలం, కళింగపట్నం పెద్దపల్లి పేటలోని కోదండ రామాలయం లోని బాల శశిశేఖర (వైష్ణవాలయం)లో గుర్తు తెలి యని వ్యక్తులు ఏడు విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనను హిందూ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఆంధ్రపదేశ్ వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు, దేవతా మూర్తులకు తగిన రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ప్రభుత్వం దేవాలయాలను కేవలం ఆదాయ వనరులుగా చూడటమే కాక వీటికి తగిన రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ సమావేశంలో దివ్వెల శ్రీనివాసరావు, జొరిగే శ్రీనివాసరావు, కొర్రప్రోలు బదరీ నారాయణ, తిప్పనబోయిన శివకుమార్, అన్నం వెంకట రమణ, పెండ్యాల హరేరాం, పోతుగంటి కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ బి.సి.సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీగా

# సీనియర్ న్యాయవాది రాజారపు శివనాగేశ్వరరావు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ బి.సి.సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీగా సీనియర్ న్యాయవాది రాజారపు శివనాగే శ్వరరావు నియమించారు. ఈ మేరకు వైఎస్సార్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కేంద్ర కార్యాలయం జారీచేశారు. ఈ సందర్భంగా శివ నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ నియామకానికి కృషి చేసిన గుంటూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాచర్ల నియోజక వర్గ మాజీ యం.యల్.ఎ. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్చార్జి యల్.అప్పిరెడ్డి,వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ బి.సి.సెల్ రాష్ర అధ్యక్షులు యం.యల్.సి. రాజగొల్ల రమేష్ యాదవ్, సత్తెనపల్లి నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ ఇంచార్జ్ డా.గజ్జెల సుదీర్ భార్గవ రెడ్డి, వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ లీగల్ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు రోళ్ళ మాదవి, వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ యస్.సి.సెల్ నాయకులు సందే పోగు గాంధినా నియామకానికి కృషి చేసినందుకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వున్న 139 బి.సి. కులాలను ఏకం చేసి 2029 లో జరగబోవు ఎన్నికలలో వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీ ఘనవిజయం సాధించుటకు బి.సి.లను ఒక గొడుగు క్రిందకు తీసుకురావడం కోసం కృషిచేస్తానని, బి.సి. కులాల యొక్క హక్కుల కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు.

## ఎఐటియు.సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

నరసరావుపేటఆర్టీసీ బస్టాండ్ దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాంబాబు ఎస్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల్ని విడనాడాలని నిరసన తెలియజేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటియుసి అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో ఆదాని అంబానీలకి దేశ సంపదను దారా దత్తం చేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్ముతుందని బడా పారిశ్రామిహేతులకు 16 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేశారని లేబర్ కోళ్లను రద్దు చేయాలని పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కూలీలకు 200 వందల రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్లతో వారు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు శ్రీనివాసరెడ్డి అంజియా ఏఐటీయూసీ ముప్పల కోటేశ్వరరావు రామారావు నాయకులు డేవిడ్ సాంసంగ్ రాంబాబు గౌస్ కోటేశ్వరరావు నాగేశ్వరరావు యాకోబు సిఐటియుజిల్లా నాయకులు గుంటూరు విజయ్ కుమార్ శివ కుమారి జి మల్లేశ్వరి పాల్గొన్నారు.

## భారతి మహాస్వామి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట పట్టణంలోని సువర్ణ మహోత్సవం సందర్భంగా శంకరమఠం నందు నిర్మించిన ముఖద్వారన్ని ప్రారంభించడానికి నరసరావుపేటకు శృంగేరి శారద పీఠాధిపతి విదుశేఖర భారతి మహాస్వామి వచ్చారు ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు భారతి మహాస్వామితో కలిసి శంకరమఠం ముఖద్వారాన్ని ప్రారంభించారు అనంతరం శంకరమఠంలో ప్రత్యేక పూజలు చేశారు భారతి మహాస్వామి వారి ఆశీస్సులు ఎమ్మెల్యే అందుకున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు భక్తులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ముద్దాయిలు సత్ప్రవర్తనతో జీవించాలి..

**- గుంటూరు జిల్లా న్యాయసేవాధికార కమిటీ కార్యదర్శి జియావుద్దీన్.**

సత్తెనపల్లి మేజర్ న్యూస్: ముద్దాయిలు సత్ప్రవర్తన తో జీవించాలని న్యాయవాదిని నియమించుకొనే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వం న్యాయ వాదిని ఉచితంగా నియ మిస్తుందని గుంటూరు జిల్లా న్యాయసేవాది ,కార కమిటీ కార్యదర్శి జియావుద్దీన్ చెప్పారు.




మంగళవారం గుంటూరు జిల్లా న్యాయసేవా ధికార కమిటీ కార్యదర్శి, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జియావుద్దీన్ సత్తెనపల్లి ఉప కారాగారంను సందర్శించారు.

ముందుగా అక్కడ ఉన్న పరిసరాలను పరిశీలించారు. ముద్దాయిలకు అందుతున్న ఆహార పదార్థాలను, ముడి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం రికార్డు లను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ముద్దాయిలకు అందుతున్న సౌకర్యాలను, ఆహారం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. బెయిల్ వేసుకొనే ఆర్థిక స్తోమత లేని కొందరు ముద్దాయిల యొక్క కేసు వివరాలు, వారు ఎన్ని రోజులుగా రిమాండ్ ముద్దాయిలు గా ఉంటున్నారు. అనే వివరాలు అడిగి తెలుసుకోవటమే కాక, వీరికి న్యాయస్థానమే ఉచితంగా ప్రభుత్వ న్యాయసహా న్యాయవాదిని నియమిస్తుందని తెలిపారు.

ఈ ఉప కారాగారం సందర్శించిన వారిలో న్యాయమూర్తి తోపాటు, ప్యానల్ న్యాయవాది బి.ఎల్ కోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని, ఉప కారాగారం అధికారి వెంకటరత్నం పాల్గొన్నారు.

## జగన్ తప్పులు, పాపాలవల్లే పథకాల అమల్లో జాప్యం మాజీ మంత్రి ప్రత్తిపాటి

**- జాలాదిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**యడ్లపాడు, మేజర్ న్యూస్:**



గత ప్రభుత్వం 5 ఏళ్లపాటు ఎక్కడా రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో రోడ్లనిర్మాణం వేగవంతమైందని, గ్రామాల్లో పొలాలకు వెళ్లే డొంకలు, చిన్న రోడ్లను కూడా బాగుచేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గత ప్రభుత్వంలా పేదల్ని మాటలతో వంచించడం కూటమి ప్రభుత్వం చేయదని, గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించుకున్నవారికి అందాల్సిన బకాయిలు కూడా త్వరలోనే అందుతా యని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండలం జాలాదిలో రూ.10లక్షలతో నిర్మించిన డ్రైనేజ్ లను ప్రారంభించిన ప్రత్తిపాటి, అనంతరం జాలాది – కొప్పర్రు మధ్య 40 లక్షల రూపాయల నిధులతో వేయబోయే మెటల్ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రాబోయే 3 నెలల్లో మూడు పథకాలు అమలు చేయనుందని, ఆగస్ట్ లో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, దానికంటే ముందే కొద్దిరోజుల్లోనే తల్లికి వంద నం, అన్నదాతా సుఖీభవ పథకాలను ప్రారంభించనుందని మాజీమంత్రి స్పష్టంచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లే ప్రస్తుతం ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల్లో జాప్యం జరుగుతోందని ప్రత్తిపాటి చెప్పారు. కూటమిప్రభుత్వం వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లు పెంచి నెలానెలా ఠంఛన్ గా అందిస్తోందన్నారు. సూపర్ 6 పథకాలు అన్నీ ఈ ప్రభుత్వం కచ్చితంగా అమలుచేస్తుందన్నారు.



జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాల వల్లే ప్రజలకు, రాష్ట్రానికి మంచిచేయడంలో కూటమి ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఆయన దిగిపోతూ రాష్ట్రానికి ఖాళీడబ్బా ఇచ్చి వెళ్లాడని ప్రత్తిపాటి తెలిపారు. గతప్రభుత్వం చేసిన తప్పుల్ని సరిచేస్తూనే చంద్రబాబు నాయుడు ప్రజలసంక్షేమం కోసం కృషిచేస్తున్నాడన్నారు. మాట ఇచ్చాక చంద్రబాబు ఎప్పుడూ వెనకడుగు వేయడన్నారు. వచ్చే నెలలో ప్రభుత్వం కొత్తగా లక్ష సామాజిక పింఛన్లు మంజూరు చేయబోతోందని, అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కష్టపడి పనిచేసే ముఖ్యమంత్రికి, మోదీ సహకారం ఉండబట్టే రాష్ట్రప్రభుత్వం ఒకవైపు జగన్ చేసిన అప్పులు తీర్చుకుంటూ, మరోవైపు సంక్షేమం..అభివృద్ధిని ఏకకాలంలో కొనసాగిస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూడా ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. జాలాది గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్ని పరిష్కరిస్తానని, ముందుగా పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నందున తారురోడ్డుకు దీటుగా ఉండేలా ఎక్కువకాలం నిలిచేలా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, పోపూరి వెంకయ్య, శివప్రసాద్, మోహన్, బాబు, ఎంపీడీవో హేమ లత, అధికారులు , నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడే యోగాంధ్ర క్యాంపియన్ - 2025

**- మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర క్యాంపియన్ – 2025లో భాగంగా పిడుగురాళ్ల పట్టణం నందు నేడు బుధవారం ది.21-05-2025న సాయంత్రం 4 గంటలకు శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు యోగాంధ్ర క్యాంపియన్ – 2025 కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందనీ పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ నేడో ప్రకటనలో తెలిపారు. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంనకు పట్టణ ప్రజలు, ప్రముఖులందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనదన్నారు.



## పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధికి రూ.10 కోట్ల రూపాయల మంజూరు చేయించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల , మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ నందు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి, గురజాల నియోజకవర్గం లోని పట్టణాల అభివృద్ధి గురించి చర్చించి, నిధులను కోరగా మంత్రివర్యులు పొంగూరు నారా యణ సానుకూలంగా స్పందించి, పిడుగురాళ్ల మున్సిపాలిటీ లోని సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం కొరకు రూ. 5 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా గురజాల మున్సిపాలిటీలోని సుంకర కుంట చెరువు పూడికతీత, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ చుట్టూ లైటింగ్, సుందరీకరణకు రూ. 2 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, గురజాల మున్సిపాలిటీ పరిధిలోని “మాచర్ల – గుంటూరు రోడ్డు”లో రోడ్డుకి ఇరువైపులా మెయిన్ డ్రైన్స్, అవుట్ ఫాల్ డ్రైన్స్ నిర్మాణం కొరకు రూ. 3 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, అభివృద్ధి పనులకు నిధులను అడుగగానే సానుకూలంగా స్పందించి, నిధులను మంజూరు చేసినందుకు గాను యరపతినేని శ్రీనివాసరావు మంత్రివర్యులు పొంగూరు నారాయణ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# ఎస్ఆర్ఎంలో స్పోర్ట్స్ కోటా అడ్మిషన్లు ప్రారంభం

- అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నూరు శాతం స్కాలర్ షిప్
- మే 26 నుంచి జూన్ 18 వరకూ స్పోర్ట్స్ కోటా ట్రయల్స్.



మంగళగిరి మేజర్ న్యూస్:

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి స్పోర్ట్స్ కోటా కింద అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బీటెక్ ఇంజనీరింగ్ తో పాటు బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లోనూ అడ్మిషన్లు జరుగుతున్నాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు యాజమాన్యం స్పోర్ట్స్ కోటాలో ప్రవేశాలు కల్పిస్తోంది. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు నూరు శాతం స్కాలర్ షిప్ సదుపాయాన్ని మేనేజ్మెంట్ కల్పించింది.ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై శివశంకర్, స్పోర్ట్స్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశీలు ఈ ఏడాది చేపట్టిన స్పోర్ట్స్ కోటారీ అడ్మిషన్ల వివరాలను వెల్లడించారు. టెన్త్, ఇంటర్ పాసై క్రీడా రంగంలో విశేషమైన ప్రతిభ చూపుతున్న విద్యార్థులు బీటెక్, బీఎస్సీ, బీఏ, బీకాం, బీబీఏ కోర్సుల్లో చేరేందుకు అర్హులుగా పేర్కొన్నారు. బీటెక్లో చేరగోరు విద్యార్థులకు టెన్త్, ఇంటర్లో తప్పని సరిగా 50 శాతం మార్కులు వచ్చి ఉండాలనీ, అదేవిధంగా బీఏ, బీఎస్సీ, బెబీఏ, బీకాం కోర్సుల్లో నీక విద్యార్థులకు బెస్ట్, ఇంటర్లో 45 శాతం మార్కులు వచ్చి ఉండాలని డైరెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరున్న ఒలింపిక్ గేమ్స్, వరల్డ్ ఛాంపియన్ షిప్, ఆసియా, సౌత్ ఆసియన్, కామన్వెల్త్ గేమ్స్ లో పాల్గొన్న వారు డైరెక్టు గా అగ్మిషన్ పొందేందుకు అర్హులుగా పేర్కొన్నారు. కాగా రాష్ట్రస్థాయిలో పేరున్న క్రీడాకారులకు స్పోర్ట్స్ ట్రయల్స్ నిర్వహించి అడ్మిషన్లు కల్పిస్తామని వివరించారు. కిందటేడాది ఒలింపిక్సు భారత్ తరఫున హాజరైన రన్నర్లు దీప్తి జీవంజి, జ్యోతిశ్రీ దండీలు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులనీ, అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్టను ఇనుమడింపజేసిన ఘనత ఏపీ ఎస్ఆర్ఎంకు ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ఏడాది వాలీబాల్, టేబుల్ టెన్నిస్, కుడ్డి. బాస్కెట్బాల్, ఫుట్బాల్, బాడ్మింటన్, అథ్లెటిక్స్, చెస్, టెన్నిస్, క్రికెట్, పవర్ లిఫ్టింగ్ అండ్ బాక్సింగ్ క్రీడల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ఈ నెల 26 నుంచి జూన్ 18 వరకూ స్పోర్ట్స్ ట్రయల్స్ ఉంటాయన్నారు. డిగ్రీ కోర్సుల్లో చేరగోరు విద్యార్థులు స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీవతి (7036589973)సంప్రదించాలని డైరెక్టర్ శివశంకర్ సూచించారు.

# జూన్ 1న వన్ డే ర్యాపిడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** లైమ్ సిటీ చెస్ అసోసియేషన్ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చెస్ అసోసియేషన్ సహకారంతో జిల్లా స్థాయి వన్డే ర్యాపిడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ జూన్ 1న పిడుగురాళ్ల పట్టణంలో జానపాడు రోడ్డు శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు చెస్ టోర్నమెంటు నిర్వహించబడునని చెస్ కమిటీ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు - రూ.200/-పెద్దలకు మాత్రమే, బహుమతులు పెద్దలకు 1వ, రూ.5000/- 2వ, రూ.3000/- 3వ, రూ.3000/- 4వ, 5వ, రూ.1500/- 6వ,10వ, రూ.1000 /- 18000 /- 15వ సంవత్సరం లోపు వారికి 1వ, రూ.3000/- 2వ, రూ.2000/- 3వ, రూ.1500/- 4వ,5వ, రూ.1000 /- 6వ,10వ, రూ.500/- 11000, ప్లేయర్స్ అందరికీ భోజనం సదుపాయం కలదు. ఆసక్తి కలవారు సంప్రదించ చవలసిన ఫోన్ నెంబర్: ప్రతాప్ కుమార్ : 9246774499, నల్లమోతు రాజు: 9849471883, సిహెచ్ సుబ్రహ్మణ్యం: 7386653644 గమనిక దయచేసి ఎవరి చెస్ బోర్డు వారే తీసుకురావలెను. తుది నిర్ణయం కమిటీ వారిది.

# ఘనంగా తిరంగా ర్యాలీ యాత్ర

- యాత్రలో పాల్గొన్న కూటమి నాయకులు

పెదకాకాని, మేజర్ న్యూస్:-



మండల కేంద్రమైన పెదకాకాలలో మంగళవారం వీర సైనికులకు మద్దతుగా తిరంగా యాత్ర ర్యాలీ స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి శివాలయం రోడ్డు వరకు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ కృష్ణకాంత్,మండల టిడిపి అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ,స్థానిక టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల నుండి అనధికార ఆశీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

## - నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరంలో వీధి వ్యాపారుల నుండి అనధికార ఆశీలు వసూలు చేసేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర పాలక సంస్థ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కౌన్సిల్ సమావేశ మందిరం నందు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి స్ట్రీట్ వెండింగ్ కమిటీ సభ్యులతో, నగర పాలక సంస్థ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పి.వి.కే నాయుడు మార్కెట్, కొల్లి శారదా హోల్ సెల్ మార్కెట్, బండ్ల బజార్ (ఫ్రూట్ మార్కెట్) ప్రాంతాల మినహా నగర పాలక సంస్థ అధికారికంగా ఎక్కడా ఆశీలు వసూళ్ళకు టెండర్లు ఇవ్వలేదన్నారు. కనుక పై ప్రాంతాలు మినహా నగరంలో వీధి వ్యాపారులు ఆశీలు పేరుతో ఎవరైనా నగదు వసూలు చేస్తే, వ్రాత పూర్వకంగా పిర్యాదు ఇస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. అలాగే రోడ్ల పై ట్రాఫిక్ అంతరాయం కలిగించే ఆక్రమణల తొలగింపులో రాజకీయ జోక్యం ఉండబోదని, అధికారులు విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాల న్నారు. కమిషనర్ మాట్లాడుతూ, వెండింగ్ కమిటీ గుర్తించిన ప్రాంతాలలో వీధి వ్యాపారుల కోసం గ్రీన్, ఎల్లో, రెడ్ జోన్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే సచివాలయ కార్యదర్శుల ద్వారా వీధి వ్యాపారుల సమగ్ర సర్వే జరుగుతుందని, వారం రోజుల్లో జోన్ల ఏర్పాట్ల పై కమిటీ సూచనల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామ న్నారు. వెండింగ్ కమిటీలో వీధి వ్యాపారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారని, అందరికి ఆమోదయోగ్యంగా ప్రాంతాలను జోన్లగా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే వెండింగ్ జోన్లకు అవసరమైన ప్రాంతాలలో అంగీకారం తెలిపిన ప్రైవేట్ స్థలాలను కూడా అద్దె ప్రాతిపదికన తీసుకుంటా మన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, యస్.ఈ నాగ మల్లేశ్వర రావు, సి.యమ్.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, కార్పొరేటర్లు బొడ్డుపల్లి స్మిత పద్మజ, ఈరంటి వరప్రసాద్, సంకూరి శ్రీనివాస రావు, షేక్ మీరావలి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా రైతు లను ఇక్కట్ల నుండి కాపాడే నాధుడే లేడా రైతులను గాలికి వదిలేస్తారా

వినుకొండ మేజర్ న్యూస్:



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము పల్నాడు జిల్లాలో రైతులు పండించిన పంటలను అమ్ముకోలేక కొనే నాథుడు లేక. ప్రభుత్వం వైపు ఎదురు చూస్తుంటే ప్రభుత్వం కూడా రైతుల్ని గాలికి వదిలేస్తే రైతుల కష్టాలు ఎవరికి చెప్పుకోవాలి గత ఏడాది ఒక కింట మిర్చి ధర30 వేల దాకా పలికిన మిర్చి ఏడాది 10000 కు పడిపోతే ఆ రైతు ఏ విధంగా చేసిన అప్పు తీర్చుకోవాలి ఏ విధంగా కవులు కట్టాలి కోసిన మిర్చి కూలీలకే రాకపోతే ఏ విధంగా రైతు అభివృద్ధి చెందుతాడో ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. అదేవిధంగా పొగాకు రైతుల కష్టాలు. పొగాకు కొట్టి మూడు నెలలైనా కొన్ని కంపెనీలు ముఖ్యంగా జీపిఐ కంపెనీ బాండ్లు ఇచ్చి వారి చేత పొగాకు సాగు చేయించి క్రాసింగ్లు ఇదిగో అదిగో అని మూడు నెలల నుంచి కాలయాపన చేస్తూ ఉంటే ఆ కంపెనీల మీద ప్రభుత్వం నియంత్రణ లేకపోతే రైతులు ఎవరికి చెప్పుకోవాలి ఆ కంపెనీలను ఎందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని రైతుల వద్ద ఉన్న పొగాకును క్రాసింగ్ చేయించి రైతులకు డబ్బులు ఇప్పించట్లేదు అన్ని రైతులే చేసుకుంటే ఇక ప్రభుత్వాలు ఎందుకు అధికారులు ఎందుకు కందుల రైతుల కష్టాలు కందులు బయట మార్కెట్లో 5000 కి 5500 దారుణంగా అడుగుతున్నారు ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ అనేక షరతులు పెట్టి ఈ క్రాప్ ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వంద శాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం కందులు ఉండాలని అలాంటి కందులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పడంతో ఇంకా దారుణంగా దళారీ వ్యవస్థ తయారై రైతులు వద్ద దారుణంగా ప్రవర్తిస్తున్నారు బయట మార్కెట్ లేనప్పుడే కదా ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలి బయట కొంటే ఇకప్రభుత్వాలు ఎందుకు ఇకనైనా రైతులు పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపించి రైతులు వద్ద ఉన్న అన్ని ఉత్పత్తులని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు పిచ్చయ్య ఆంజనేయులు వెంకటేశ్వర్లు రామారావు కృష్ణమూర్తి వెంకటరమణ నర్సింగరావు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

-షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందన



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**ఈరోజు మేము చేపట్టిన సంస్కరణల కారణంగా ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోంది, దీనిపై దేశవ్యాప్తంగా చర్చసాగుతోంది, రాబోయే రోజుల్లో ఏపి మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టుదలతో ముందుకు సాగుతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి లో మంగళవారం జరిగిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 47మంది విద్యార్థులకు గిఫ్ట్ హ్యాంపర్, శాలువా, మెడల్ ను మంత్రి లోకేష్ బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉందని, ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులు తలెత్తుకు తిరిగేలా చేశారన్నారు. ఎన్నికష్టాలు ఎదురైనా లక్ష్యసాధన కోసం జీవితంలో కసి, పట్టుదలతో ముందుకు సాగాలని ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూసి విద్యార్థులు నేర్చుకోవాలన్నారు.

**సవాళ్లు ఎదురైనా సంస్కరణలు ముందుకే!**

అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో మార్పు తేవాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నామని, నేడు మీరు సాధించిన విజయాల వల్ల సమాజంలో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లని, వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు స్కూళ్ల మాదిరి ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలపై పత్రికల్లో ప్రకటనలు ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుస్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. తాను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ విద్యలో ప్రారంభించిన సంస్కరణలను జూన్ నెలాఖరుకు పూర్తిచేస్తామని, బాలికావిద్యకు పెద్దపీట వేస్తూ విద్యావ్యవస్థలో మార్పులు తేవాలని నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే నిర్ణయించుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు కలలు నెరవేర్చ డానికి విద్యార్థులు కష్టపడటంతో పాటు ఇష్టపడి చదవాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఉన్నత విద్యలో పూర్తి ఫీజు రీ ఎంబర్స్ మెంట్, పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుచేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్నివిధాలుగా అండగా నిలుస్తామ న్నారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ తో మంచి ఫలితాలు సాధించిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎపిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య Ex M.L.C. నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ సారధ్యంలో గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోతడక గ్రామం నందు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కుమ్మరి శాలివాహన ఆడపడుచు కొల్లిపాక స్వాతికి వైద్య ఖర్చులు నిమిత్తం గుంటూరు జిల్లా కమిటీ గతంలో 27,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు .కొల్లిపాక స్వాతి మందులు వాడుకొనుచు తన ఆరోగ్యం కొంత మెరుగుపడిన తర్వాత అనారోగ్యం కారణంగా ఇంటర్మీడియట్ తో ఆపివేసిన తన చదువుని డిగ్రీ వరకు కొనసాగించాలని కోరుకుంటున్నట్లు అందుకు ఆర్థిక సాయం చేయవలసిందిగా మరియు తన చదువుని పూర్తి చేసే వరకు తనకి అండగా ఉండవలసిందిగా గుంటూరు జిల్లా కమిటీని కోరగా, కుమ్మరి శాలివాహన సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ ఇందుర్తి శివన్నారాయణ మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఆకారపు అంకమ్మరావు, జిల్లా యువజన అధ్యక్షులు మామిళ్ళపల్లి సుబ్బారావు, జిల్లా కార్యదర్శి రాజవరపు శ్రీనివాసరావు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ యనగందల పూర్ణచంద్రరావు, పట్టణ ఉపాధ్యక్షులు రాజవరపు సుబ్బారావు, కొండూరు వెంకటేశ్వర్లు చొరవ తీసుకొని భాష్యం స్కూల్లో ఐఐటి గణితం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మరియు శాలివాహన సంఘం నాయకులు సర్దెన శ్రీనివాసరావు గారితో కూర్చొని మాట్లాడి కొల్లిపాక స్వాతికి వైద్య నిమిత్తం గుంటూరు జిల్లా కమిటీ గతంలో చేసిన ఆర్థిక సాయం గురించి వివరించి ప్రస్తుతం చదువు నిమిత్తం సాయం చేయాలని కోరగా అందుకు ఆయన సమ్మతించి గుంటూరు జిల్లా కమిటీపై నమ్మకంతో కొల్లిపాక స్వాతి డిగ్రీ పూర్తి చేసే వరకు పుస్తకాల దగ్గర నుంచి కాలేజ్ ఫీజు వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పుసులూరి ముత్యాలరావు కాలేజీ యూనిఫామ్ నిమిత్తం 2,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.గుంటూరు జిల్లా కమిటీ సర్దెన శ్రీనివాసరావు మాస్టారుకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## త్వరలోనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:**

రజక కాలనీలో తాగునీటి పైప్ లైన్ పనులకు జీవీ, మక్కెన శంకుస్థాపన వినుకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాస్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో శుద్ధమైన నీరు పరిశుభ్రమైన కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు, కాలువల్లో చెత్త పేరుకుపోకుండా డ్రైనేజి వ్యవస్థ శుభ్రం చేయడం వంటి పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి సమీపంలోని రాజీవ్ రజక కాలనీలో తాగునీటి పైప్ లైన్ పనులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామీణ తాగునీటి సరఫరా పథకం ద్వారా రూ.19.89 లక్షలతో 250 ఇళ్లకు సురక్షిత జలాలు సరఫరా చేసేలా పైప్ లైన్ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పైప్ లైన్ ఏర్పాటుతో కాలనీవాసులకు తాగునీటి ఇబ్బందులు దూరమవుతాయని తెలిపారు. ఇప్పటికే అమృత్ పథకంలో కాలనీలకు నీటి సరఫరా మెరుగుపరచడానికి పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. మక్కెన మల్లికార్జునరావు సహకారంతో ఈ రజక కాలనీ ఏర్పాటైందని, దీన్ని అభివృద్ధి చేసే బాధ్యతను తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. పట్టణంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చి సురక్షిత మంచినీరు సరఫరా చేస్తామన్నారు. త్వరలో అంతర్గత రోడ్లు, అంగన్వాడీ కేంద్రం, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ కాలనీ ఏర్పాటు చేశామని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జీవీ ఆంజనేయులు కూడా ఈ కాలనీ ఏర్పాటుకు పూర్తిగా సహకరించారని, ఎంతోమంది ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించాలని చూసినా మంచి కార్యక్రమాన్ని అడ్డుకోవడం తగదని ప్రోత్సహించిన ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడికి గురైన సాక్షి టీవీ రిపోర్టర్ అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** కారంపూడిలో కూటమి ప్రభుత్వ దాడికి గురైన సాక్షి టీవీ రిపోర్టర్ అశోక్‌ను శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మంగళవారం పరామర్శించారు.అశోక్‌ను పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు..

## శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మైన శ్రీ మహంకాళి అమ్మవారు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు మంగళ వారం శ్రీ ధనలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు .శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు అమ్మవారి 48వ పునః ప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా మంగళ వారం చండీ హెూమం. నిర్వహించారు.. పోసాని నాగేశ్వర రావు. చండీ హెూమంలో పాల్గొన్నారు. తదనంతరం భక్తులు అమ్మ వారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి. కే సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగప్రసాద్, ఆలయ పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జెండా నే పార్టీ ఏజెండా - మహానాడులో ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి, మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతితో పాటుగా రాష్ట్ర సంక్షేమం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు పరిపాలన చేశారని ఎమ్మెల్సీ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్ వి ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఆలపాటి మాట్లాడుతూ కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అలాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. అవసరమైతే పార్టీ పదవులను కూడా త్యాగం చేయాలని ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని చివరి శ్వాస వరకు పార్టీ కోసమే పని చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఆత్మ గౌరవం కోసం ఎన్టీ రామారావు పని చేస్తే ఆత్మవిశ్వాసం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నాసులు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన చేశారని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాలను మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఆలపాటి ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడు అండగా ఉండాలని, ఎన్ని కష్టాలు వచ్చినా అదే రేపు పడకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని ఈ సందర్భంగా ఆలపాటి కోరారు. అదేవిధంగా పలువురు టిడిపి నాయకులు మహానాడు ను ఉద్దేశించి ప్రసంగించారు.

## ఫారం పాండ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :**

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సేద్యపు నీటికుంట(ఫారం పాండ్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావు పేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు రైతులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కాసు బ్రహ్మానంద రెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులకు ఘన నివాళులు

### చేసిన పదవులుకాదు చేసిన పనులు శాశ్వతం - మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, మహారాష్ట్ర గవర్నర్,కేంద్ర హెూంశాఖ మంత్రి, ఏఐసిసి అధ్యక్షులు "కాసు బ్రహ్మానంద రెడ్డి" "టంగుటూరి ప్రకాశం పంతులు" వర్ధంతి సందర్భంగా వారికి మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజున ఇద్దరు మహానుభావుల వర్ధంతి ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. వారికి నివాళులు అర్పిస్తున్నాం. టంగుటూరి ప్రకాశం పంతులు భారతదేశం స్వతంత్రం కోసమే కాదు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, తన ప్రాణాలను సైతం బ్రిటిష్ వారికి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి గుండెలు చూపెట్టి, కాల్చుకుంటే కాల్చుకోండి, స్వతంత్రమే నాకు ముఖ్యమని సాటి చెప్పిన మహానుభావుడు టంగుటూరి ప్రకాశం పంతులు తన ఆస్తి మొత్తం దేశం కొరకు, ఈ రాష్ట్రం కొరకు, ప్రజల కొరకు, వారి పిల్లల మంచి భవిష్యత్తు కొరకు పోరాడిన మహానుభావుడు. అటువంటి మహనీయుడు వల్లే, ఈ దేశం, ఈ రాష్ట్రం స్వతంత్రం వచ్చి ఎంతో హాయిగా మన కార్యకలాపాలు మనమే చేసుకునే విధంగా ఏర్పడింది. అలాగే మరో మహానుభావుడు కాసు బ్రహ్మానంద రెడ్డి ఈ ప్రాంతం, ఈ దేశమే కాదు దేశంలో తనకంటే ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు, ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, అంచలంచలగా ఎదిగి, ముఖ్యమంత్రి, హెూం మంత్రి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, గవర్నర్, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. చేసిన పదవులు కాదు, చేసిన పనులు శాశ్వతంగా మిగిలిపోతాయనేది బ్రహ్మానంద రెడ్డి, ప్రకాశం పంతులు వంటి మహానుభావుల చరిత్ర చూస్తే, చదివితే తెలుస్తుంది. ఈరోజు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో పోచంపాడు కావచ్చు, మొట్టమొదటిసారి ఈ దేశంలోనే 90 కులాలను వెనకబడ్డ కులాలుగా, బీసీలుగా వారికి చట్టబద్ధత తీసుకువచ్చి, కోర్టుకెళ్లి పోరాటం చేసి, మళ్లీ వారికి చట్టబద్ధత తీసుకువచ్చి, ఈరోజు వరకు ఆ కులాలన్నీ బీసీలుగా రిజర్వేషన్లు, అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారంటే దానికి మూల కారణం కాసు బ్రహ్మానంద రెడ్డి ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అని చెప్పాలి. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇండస్ట్రీలు లేని తరుణంలో హైదరాబాద్ లో 20,30 కేంద్ర వాణిజ్య సంస్థలను తీసుకువచ్చి, కొన్ని వేల, లక్షల మందికి ఆరోజు ఇండస్ట్రీ కల్పించి హైదరాబాదును ఇండస్ట్రీ ఆ హబ్ గా తీర్చిదిద్దారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆ రోజుల్లో అమృతరావు లాంటి వారు అనేకమంది ఈ రాష్ట్రం కోసం పోరాటం చేస్తే, ఇందిరాగాంధీ ని మెప్పించి, ఒప్పించి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కి శంకుస్థాపన చేయటం జరిగింది. రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ ఈ రోజున వైజాగ్ లో రైల్వే జోన్ తేవాలంటే ఎన్ని కష్టాలు పడుతున్నారో చూస్తున్నాం. అటువంటి తరుణంలో హైదరాబాదులో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ ని బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి తీసుకురావడం జరిగింది. ఇలా అనేక కార్యక్రమాలు భారతదేశంలోనే మొట్టమొదటిసారి పేదవారికి సొంత ఇల్లు ఉండాలని, ఎల్ఐసి ద్వారా రుణం తీసుకువచ్చి, ఈరోజుకి ఉన్నాయి. మీరు బచ్చికాపురం గ్రామానికి వెళితే, తూబాడు, చిరుమామిళ్ల వెళితే అక్కడ మొట్టమొదటిసారి ప్రభుత్వం నిధులతో కట్టిన పేదవారినివాసాలు కనిపిస్తాయి. వారు అనేక కార్యక్రమాలు చేసి మార్గదర్శకులు అయ్యారు. అటువంటి మహానుభావులకు ఈరోజు నివాళులర్పిస్తున్నాం. వారి అడుగుజాడల్లో నడవటానికి అనేకమంది నాయకులు ముందుకు వెళ్తున్నామన్నారు.

## నీ రౌడీ రాజకీయం ఇకపై చెల్లదు జగన్

- ప్రజ్నలి, అధికారుల్ని బెదిరించడం మానుకో
- హితవు పలికిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించండి రౌడీ రాజకీయం అంటే ఎలా ఉంటుందో ప్రజలకు రూచి చూపిస్తానని జగన్ చెప్పకనే చెబుతున్నాడని, చేజారిపోతున్న పార్టీని కాపాడుకోవడం మానేసి కక్ష సాధింపులు ఎలా చేయాలో చేసి చూపిస్తామని హెచ్చరికలు జారీ చేయడం ఆయనలోని సైకో లక్షణాలను మరోసారి బయటపెట్టినట్లయిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. మంగళవారం తాడేపల్లిలో నిర్వహించిన వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యాలపై మోహనకృష్ణ స్పందించారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... సీఎం పదవిపై కాంక్షతో శవ రాజకీయాన్నే నమ్ముకున్న జగన్... ఉక్రోషంతో ఊగిపోతూ కూటమి పాలనలో స్వేచ్ఛగా పనిచేస్తున్న అధికారులపై బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. తాను అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేస్తా... రాష్ట్రానికి పెద్ద పెద్ద కంపెనీలు తీసుకొస్తా... యువతకు ఉపాధి కల్పిస్తా... రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా... అనే హామీలు ఇవ్వడం మానేసి ఒక్కొక్కరి బట్టలు విప్పుతా... నేనంటే ఏంటో చూపిస్తా... సినిమా చూపిస్తా... రిట్కైరైనా, దేశం విడిచివెళ్లినా రప్పిస్తాం... శిక్షిస్తాం అంటూ అధికారులను బెదిరించడం దారుణమన్నారు. జగన్ తాటాకు చప్పుళ్లు... ఊడత ఊపులకి ఎవరూ భయపడరనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షల కోట్ల ప్రజాధనం దోచుకున్న జగన్... తన అవినీతి సొమ్ముతో వ్యవస్థలనే భయపెట్టాలని చూస్తున్నాడని అన్నారు. ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం జగన్‌ను ఆ పార్టీ నాయకులే నమ్మకపోవడంతో పార్టీని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే వైసీపీ శ్రేణుల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం తాడేపల్లి ఇంటి గేటును కూడా కార్యకర్తలను తాకనివ్వని జగన్... ఇప్పుడు సానుభూతి కోసం ఆ కార్యకర్తలపైనే లేని ప్రేమను ఒలకబొస్తూ జగన్ 2.0లో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. జగన్‌పై ఉన్న కేసులన్నీ తేలితే శాశ్వతంగా జైలుకు వెళ్లడం ఖాయమని... మద్యం కేసులో త్వరలోనే శిక్షపడుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కళ్లు నెత్తికెక్కిన స్థాయిలో నిర్ణయాలు తీసుకున్న జగన్... థర్టీ ఇయర్స్ నేనే సీఎం అని చెప్పుకున్నారని, ఆయన మాటలు నమ్మి విచ్చలవిడిగా ప్రవర్తించిన వారంతా ఇప్పుడు జైల్లో చిప్పకూడు తింటున్నారని, మరోసారి జగన్ మాటలు నమ్మితే ఎందుకు పనికిరాకుండా పోతారని అన్నారు. 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోయినా జగన్ వ్యవహార శైలీలో ఏమాత్రం మార్పు రాలేదని, ఇప్పటికీ ప్రజల్ని, అధికారుల్ని గౌరవించలేకపోతున్నారని అన్నారు. అధికారుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని... అంతేకానీ ఇలా పిచ్చి మాటలు మాట్లాడుకుంటూ పోతే భవిష్యత్తులో వైసీపీ అనే పార్టీ ఈ రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయమని మోహనకృష్ణ పేర్కొన్నారు.

# తెలుగు వారి గుండెచప్పుడు టీడీపీ

- అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన చంద్రబాబుతోనే సాధ్యం
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు
- రాష్ట్రంలోనే గుంటూరు ఈస్ట్ రోల్ మోడల్
- గుంటూరు తూర్పు నియోజకవర్గ మినీ మహానాడులో
- పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగు జాతి గుండెల్లో చెరగని సంతకం విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు అని, తెలుగు వారి గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ అన్నార్థుల, అభాగ్యులకు ఆపన్నహస్తం ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు దేశం పార్టీకి కార్యకర్తలే దైవ స్వరూపమని స్పష్టం చేశారు. నందమూర తారకరామారావు భౌతికంగా మన మధ్య లేకున్నా, వారు అందించిన స్ఫూర్తి, వారి చూపించిన మార్గం, వారు ఆచరించిన విధానాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆచరిస్తున్నారని తెలిపారు. అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పసుపు రంగునే గుండెలపై పచ్చబొట్టుగా దిద్దుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రూపంలో ఎన్టీఆర్ ఆశయం బతికే ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో నిరంతరం పునరంకితమవుతూనే ఉంటామని తెలిపారు. కేవలం పది నెలల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకతాటిపై నడిపిస్త్తున్నరని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కారులా పని చేస్తున్నాయని తెలిపారు. వైసీపీ అరాచకాలను ఎండకడుతూ వైసీపీ పాలనలో నిర్బంధ కాండను ఎదుర్కొంటూ యువగళం పాదయాత్ర ద్వారా యువ నాయకులు నారా లోకేశ్ కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారని చెప్పారు. సామాజిక పింఛన్లను పది రెట్లు ఒకేసారి పెంచిన ఘన సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందని కొనియాడారు. డీఎస్సీ నోటిఫికేషన్ పై సంతకం ద్వారా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ పారిశ్రామికవేత్తను అందించాలనే కృత నిశ్చయంతో పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను చెప్పినట్లు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ , మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు చేస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పాస్టర్లకు నిలిపివేసిన గౌరవ వేతనాన్న అందించామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కేవలం ఆరు నెలల్లోనే రూ.2 కోట్లు వరకు ఇచ్చామని తెలిపారు. వైసీపీ హయాంలో నిలిపివేసిన స్కాలర్ షిప్ లు, మౌజన్, ఇమామ్ ల గౌరవ వేతనం పునరుద్ధరించామన్నారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ తీసుకొచ్చామన్నారు. నిరుద్యోగుల జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, నందివెలుగు బ్రిడ్జి పనులు పున ప్రారంభించామని, శంకరవిలాస్ బ్రిడ్జి శంకుస్థాపన చేపట్టామని వెల్లడించారు. గుంటూరు తూర్పులో బీసీ సంక్షేమ హాస్టల్ (కోడి గుడ్డు సత్రం) పనులు పూర్తి చేశామని, బీ.ఆర్ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.



**కార్యకర్తలకు ఘన సత్కారం**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీ జెండాను తమ భుజస్కంధాలపై మోసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఘన సత్కరించారు. ఏపీఐఐసీ ఛైర్మన్ డేగలప్రభాకర్, రాఘవేంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, మద్దిరాల మేని, పోతురాజు సమత, రాజకుమారి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

శ్రీ వీరాంజనేయస్వామి వారి
హనుమజ్జయంతి మహోత్సవ ఆహ్వానం

సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం, పొన్నూరు.

పొన్నూరు పట్టణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా రేపు అనగా గురువారం (22.05.2025) హనుమజ్జయంతి మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకుల చేత స్వామి వారికి విశేష పూజలు నిర్వహించబడును. ఈ కార్యక్రంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని శ్రీ వీరాంజనేయస్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి ఆయన కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాము.
22వ తేదీ ఉదయం 4 గంటలకు విస్వక్సేన పూజ, పుణ్యాహ వాచనము.
పంచామృత విశేష అభిషేకము, అలంకరణ జరుగును.
మధ్యాహ్నం 12 గంటలకు లక్ష తమలపాకులు, మల్లెపూలతో పూజ జరుగును.
సాయంత్రం 4 గంటలకు నివేదన, నీరాజనం, తీర్థప్రసాదాల వినియోగం జరుగును.
గురువారం రాత్రి 7 గంటలకు శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయస్వామి వారి దివ్య తిరు కళ్యాణ మహోత్సవం జరుగును. 23.05.2025 అనగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి శ్రీ స్వామివారి దివ్య రథోత్సవం నిర్వహిస్తారు.
గద్దె వెంకట అమర్‌నాథ్, కార్యనిర్వహణాధికారి